

# నవభూమి హైదరాబాద్

22 మే,2025 గురువారం|పేజీలు:7

www.epaper.navabhoomi.in




# రాజీవ్ గాంధీ వర్ధంతి

- కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 21:** ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ ఆర్థిక సరళీకృత విధానాలతో దేశాన్ని బలమైన ఆర్థిక దేశంగా నిలబెట్టారు యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారు పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ క్కరు గుర్తు తెచ్చుకున్నారు తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్ కు గట్టి గుణపాఠం చెప్పారు మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేశారు కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్ కు బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు వేశారు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు మేం బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి మద్దతు తెలిపాం ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ ని విమర్శిస్తున్నారు తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్ రెడ్డి రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తున్నారు సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు మేం కట్టుబడి పనిచేస్తాం

**పాక్‌కి బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాము బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి.. మద్దతు తెలిపామని ఆయన గుర్తు చేశారు. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తున్నారంటూ కిషన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారని గుర్తు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు.. రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబంతోపాటు కాంగ్రెస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతామని.. అది తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు తాము కట్టుబడి పని చేస్తామన్నారు.

ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన అభివర్ణించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని రాజీవ్ గాంధీ నిలబెట్టారన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని వివరించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకున్నారన్నారు. తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారని ఆయన సోదాహరణగా వివరించారు.

తమ దేశాన్ని తామే రక్షించుకోగలుగుతామని.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనకడుగు వేశారన్నారు. అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు

## శంషిగూడ ప్రభుత్వ భూములపై
# రిజిస్ట్రేషన్లు చట్ట విరుద్ధం

- సుప్రీంకోర్టు స్టేటస్ కో ఉన్నా, విక్రయాలకు ప్రయత్నాలు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలపై తీవ్ర ఆరోపణలు
- అధికారుల నిర్లక్ష్యంపై కఠినచర్యలు తీసుకోవాలని ఫిర్యాదు




**కూకట్‌పల్లి, మే21, (నవభూమి ప్రతినిధి) :** మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి మండలంలోని శంషిగూడ గ్రామం సర్వే నెం.57లో ప్రభుత్వానికి చెందిన భూములపై భారీగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయస్థానాలు ఇచ్చిన స్టేటస్ క్వో ఆదేశాలను లెక్కచేయకుండా కొందరు భూమాఫియా ముఠా, నకిలీ పత్రాలతో భూముల అమ్మకాలు జరుపుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల బీ. నర్సింహారావు అనే వ్యక్తి మెడ్చల్ కలెక్టర్, ఐజి అండ్ ఆర్ఎస్, కూకట్ పల్లి ఎస్ ఆర్ ఓ, తహసీల్దార్ అధికారులకు లేఖలు రాసి, భూములపై ఎలాంటి రిజిస్ట్రేషన్లు, మార్పులు చేర్పులు కొనసాగించవద్దని పిర్యాదు చేశారు. సుప్రీంకోర్టులో రెండు కేసులు ఎస్ ఎల్ పి నెం. 7015/2022 మరియు ఎస్ ఎల్ పి నెం.6653/2025 లు కొనసాగుతున్నాయని, హైకోర్టులోనూ విపి నెం. 4044/2014 లో స్టే ఉన్నప్పటికీ కొందరు అధికారులు వివాదాస్పద భూములపై లావాదేవీలు చేసేందుకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.

**బలహీన వర్గాల కోసం మంజూరైన భూములు...**

ఇటీవలి తెలంగాణ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం సివెన్ సెవెన్ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంషిగూడ గ్రామం సర్వే నెం.57లో భూములు మక్తా కేటగిరీకి చెందిన ప్రభుత్వ భూములుగా నమోదు కాగా, గతంలో బలహీన వర్గాల ఇండ్ల కోసం వాటిని కేటాయించారని నర్సింహారావు లేఖల్లో వివరించారు. జిహెచ్ఎంసిలో పిటి ఐఎన్ నెం.1240201138 (రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్. 8367/2019) మరియు పిటీఐఎన్ నెం.1240200728 (రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్.526/2020) ఆధారంగా కొందరు తమ పేరిట హక్కులు సృష్టించుకు న్నట్లు ఆరోప ణలు ఉన్నాయన్నారు.




**కోర్టు ఉత్తర్వులు బేఖాతర్**

సుప్రీంకోర్టు, హైకోర్టు స్టేటస్ క్వో ఆదేశాలు ఉన్నా... సంబంధిత శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా విక్రయాలు, రద్దులు, రిటిఫికేషన్లు చేస్తున్నారంటే ఇది కచ్చితంగా చట్ట విరుద్ధం అని నర్సింహారావు లేఖల్లో పేర్కొన్నారు. జిహెచ్ఎంసి పన్ను సమాచారం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, కోర్టు ఉత్తర్వులను ఆధారంగా చూపుతూ చేసిన విజ్ఞప్తులను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలంటూ ఆయన కోరారు. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లకూడదన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు.

# తెలంగాణలో భారీ వర్షాలు

- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్:** తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. వర్షం దంచికొడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఇవాళ(బుధవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ముందు జాగ్రత్తలు తీసుకోవాలి**

ఈ సందర్భంగా వర్షానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారుధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు

# ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం

### ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

### తాసిల్దార్ వాణిరెడ్డి, ఉప్పల్ సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు




**ఉప్పల్-నవభూమి :** ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ తాసిల్దార్ వాణిరెడ్డి పేర్కొన్నారు,ఉప్పల్ తాసిల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ సామ్సన్ పాల్,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,అలివేలు ఇతర అధికారులు బుధవారం ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్ లోని హై కోర్టు కాలనీలోని సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది, ఉప్పల్ లోని హైకోర్టు కాలనీలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రెవెన్యూ నడుం బిగించింది,బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉప్పల్ తాసిల్దార్ వాణి రెడ్డి హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

# రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివి

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మర్చిపోలేని అని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. గురువారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బలం రాయిలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను భారతదేశ ప్రజలు ఎన్నింటికి మర్చిపోలేరని వివరించారు. ఆయన పరిపాలనలో ఇంటర్నెట్ విప్లవాన్ని తీసుకొచ్చారని, యువతీ యువకులకు ఇరవై ఒక్క సంవత్సరాల వయసు ఓటు హక్కునుండి 18 సంవత్సరాలకే కుదించాలని చెప్పారు. వీటితోపాటు రోజ్గార్ యోజన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి కూలికి పని కల్పించే విధంగా చట్టం చేశారని అలాగే కేంద్రం నుండి నిధులను జనాభా దామాషా ప్రకారంగా గ్రామాలకు నిధులను కేటాయించిన ఘనత ఆయనకు దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో బోయినపల్లి వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళి అర్పించారు

# రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా నరసింహారాజుకు ప్రశంసా పత్రం, నగదు బహుమతి

### ■ బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు ప్రతిష్టాత్మక గుర్తింపు



**కూకట్‌పల్లి, మే 21, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రజలతో మరింత సమీప సంబంధం ఏర్పరచుకోవడానికి చేపట్టిన నూతన ప్రయోగాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ముఖ్యంగా పౌరుల అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమంగా సేవలందిస్తున్న పోలీస్ స్టేషన్లు, వాటి అధికారి స్థాయిలో ఉద్యోగులను గుర్తించి సత్కరిస్తున్నారు. ఈ క్రమంలో సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు రెండు విభిన్న గౌరవాలు లభించాయి. క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిశీలించిన డీజీపీ కార్యాలయం, రాష్ట్రవ్యాప్తంగా టాప్ 10 పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసింది. ఇందులో బాలానగర్ పోలీస్ స్టేషన్ 9వ స్థానంలో నిలవడం విశేషం. ఇది కేవలం ఫలితంగా మాత్రమే కాకుండా, ప్రజలతో పోలీస్ వ్యవస్థ బలమైన అనుబంధం గా ఏర్పడుతోందనేందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఈ వ్యవస్థలో ప్రజలు పోలీస్ స్టేషన్ సేవలకు దగ్గరవుతున్నారని చెప్పవచ్చు. స్పందన వేగం, అధికారుల ప్రవర్తన, సమస్య పరిష్కారం వంటి అంశాలపై వచ్చిన విలువైన ఫీడ్‌బ్యాక్‌ను కేంద్రంగా చేసుకొని పోలీస్ స్టేషన్ల పనితీరును ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. ఈ విశ్లేషణలన్నింటిని పరిగణనలోకి తీసుకొని, ప్రజల అభిప్రాయం, క్యూఆర్ కోడ్ ఆధారంగా టాప్ 10 ఎస్ హెచ్ ఓ లలో బాలానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ టి. నర్సింహరాజు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, 5000 నగదు బహుమతిని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహరాజు మాట్లాడుతూ...ఇది నాకు వ్యక్తిగత గౌరవంతో పాటు బాలానగర్ స్టేషన్‌కు, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు ప్రజల నుంచి వచ్చిన మద్దతుకు ప్రతీకగా భావిస్తున్నానని తెలిపారు. పోలీస్ స్టేషన్‌ల పట్ల ఉన్న భయం స్థానంలో నమ్మకాన్ని నెలకొల్పగలిగిన దిశగా ఇది ముఖ్యమైన మైలురాయని పేర్కొన్నారు. ఈ విజయానికి కారణం తమ స్టేషన్ సిబ్బంది నిర్విరామంగా ప్రజల కోసం పనిచేసే నిబద్ధత, అలాగే సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సీపీ, డీసీపీ, ఏడీసీపీ, ఏసీపీ లాంటి ఉన్నతాధికారుల ప్రోత్సాహం అని తెలిపారు. ఈ విజయం ఇతర స్టేషన్లకు మార్గదర్శకంగా నిలవాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు

# కెపిహెచ్‌బి కాలనీలో ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు

### ■ హాజరైన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు






**కూకట్ పల్లి, మే 21, (నవభూమి ప్రతినిధి) :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకుని కేపిహెచ్బి డివిజన్‌లో నివాళి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు పర్యవేక్షణలో నెక్సస్ మాల్ సమీపంలోని రాజీవ్ సర్కిల్ వద్ద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కరుణాకర్ నాయుడు, మేకల మైకల్, ఓబీసీ సెల్ తూము సంతోష్, ఏఎంసీ మెంబర్ పనింద్ర కుమార్, వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రంజిత, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మారుతి, కార్పొరేటర్ అభ్యర్థి రఘు, గండం రాజు, అరవింద్ రెడ్డి, రాజేష్ గౌడ్, అప్పారావు, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, నరసింహ, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, బచ్చు మల్లీ, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, బండి సుధా, విజయలక్ష్మి, సరోజ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి విస్తృత సమావేశం

**కుత్బుల్లాపూర్ - మే 21:(నవభూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిది అన్ని గ్రామాల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది పాకిస్తాన్ దుష్చర్య ప్రతీకారంగా భారత ప్రభుత్వం త్రివిధ దళాలు విజయం సాధించిన సందర్బంగా సైనికులను భారత జాతి ఐక్యత చాటుతూ మొన్న రాష్ట్ర వ్యాప్తంగా ట్యాంక్ బండ్ లో నిర్వహించిన తిరంగా ర్యాలీ విజయవంతం అయి అదే స్ఫూర్తి చాటుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ హెచ్ ఎం టినుండి ఐడిపోఎల చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ 24-05-2025 న ఉన్నందున ఈ కార్యక్రమంనకు సంబందించి భారీ ఎత్తున జనసమీకరణ గురించి ఈరోజు బుధవారం మున్సిపాలిటీ ముఖ్య నాయకుల సమావేశం గండిమైసమ్మ ఉజ్వల్ గ్రాండ్ హోటల్ నందు నిర్వహించడం చేయడం జరిగింది ఈ కార్యక్రమమునకు ఇంచార్జిగా రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అర్కల సుధగారు రావడం జరిగింది.ముఖ్య అతిధిలు రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి గారు జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్ జిల్లా బీసీ మోర్చా నాయకులు ఏ శ్రీశైలం యాదవ్ గారు పాల్గొని తిరంగా ర్యాలీ కార్యక్రమం గురించి దిశగా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శిలు ఏ శ్రీనివాస్ యాదవ్, ఆర్ నర్సింహా చారి, సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి, భాను గౌడ్,వెంకటేష్ నాయక్,రోజా, రాజ్ కుమార్, శ్రీధర్ గౌడ్, నర్సింహా చారి,వై శ్రీనివాస్ రెడ్డి, మధు, పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వివేక్‌ను కలిసి సంక్షేమ సంఘం నాయకులు



**కుత్బుల్లాపూర్ - మే 21:(నవభూమి) ప్రతనిధి)** బి-ఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉషోదయ కాలనీ ఫేజ్ -1 నూతన కార్యవర్గం సభ్యులు.ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1 కాలనీకి చెందిన నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం కాలనీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి అందరినీ కలుపుకుంటూ కాలనీ సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 125 - గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1 కాలనీ నూతన అధ్యక్షులు డేగల సతీష్ బాబు, ప్రధాన కార్యదర్శి బి. నర్సింహా రెడ్డి, సలహాదారులు సుధాకర్ రెడ్డి, సభ్యులు మధుసూదన్ గుప్తా, డేవిడ్ రాజు, కె.శ్రీనివాస్, రసూల్, రమేష్, సోమశేఖర గౌడ పాల్గొన్నారు

# ఆల్ ఇండియా డాన్స్ మ్యూజిక్ కాంపిటీషన్‌లో కూచిపూడి నృత్యానికి ప్రథమ స్థానం (సోలో) ప్రథమ స్థానం (గ్రూపులో) విజయం



**ఖైరతాబాద్ మే 21 (నవభూమి ప్రతినిధి)-** కళాక్షేత్ర ది డాన్స్ అకాడెమి చిన్న జీయర్ ఆశ్రమం ఘంటాశాల పవన్ కుమార్ ,నాట్య పోటీలలో సప్పిడి మోక్షశ్రీ 8 వ తరగతి చదువుతున్న విద్యార్థినిఆల్ ఇండియా డాన్స్ మ్యూజిక్ కాంపిటీషన్ లోకూచిపూడి నృత్యానికి గాను ప్రథమ స్థానం (సోలో) ప్రథమ స్థానం ((గ్రూపులో) విజయం సాధించిం.6వ, జాతీయ స్థాయిలో నవంబర్ 2004లో న్యూ ఢిల్లీ లోని ఏపీ భవన్ లో నిర్వహించిన నృత్య పోటీల్లో పాల్గొని, ప్రథమ స్థానం (సోలో) గ్రూపులో ప్రథమ స్థానం, కళా సౌరభ కర్నూలు వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన 10 తరగతి వార్షికోత్సవాలలో కూచిపూడి భరతనాట్యల పోటీలలోపాల్గొని ద్వితీయ స్థానం (సోలో) ద్వితీయ స్థానం (సోలో) 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కల్చరల్ ఫైన్ ఆర్ట్ ఫెడరేషన్ వారు నిర్వహించిన 7వ జాతీయ స్థాయి డాన్స్ మ్యూజిక్ కాంపిటీషన్ లో పాల్గొని... ప్రథమ స్థానం (సోలో)ఇప్పటి వరకూ గెలుపొందింది.,అవార్డు / బిరుదులు : నర్తనబాల నాట్య నివేదన భారతీయ ప్రియదర్శినినాట్య మయూరి నాట్య ఊర్వశి నమో యామినినాట్య శిరోమణి అందెల రవళ సౌత్ ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నాట్య రాజహంస అవార్డ్ ఎన్నో అవార్డులు పొందారు

# అబ్దుల్ సత్తార్ కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ నవభూమి:** అనారోగ్యంతో మృతి చెందిన రామంతాపూర్ ఇందిరానగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్తార్ కుటుంబాన్ని పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అబ్దుల్ సత్తార్ సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే.దీంతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,తోఫిక్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,నామ్ రాజీ రెడ్డి,బొక్క సురేష్,షాగా శ్రీధర్ భాస్కర్,జిల్లు,అరుణ్ సాయి,జంగయ్య,సతీష్ గౌడ్,తో కలిసి బుధవారం అబ్దుల్ సత్తార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు,

# ఆర్టీఐ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అయోధ్య రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 21:** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా పదవీబాధ్యతలు స్వీకరించిన బోరెడ్డి అయోధ్యరెడ్డి బుధవారం నాడు నాంపల్లిలోని సమాచార హక్కు చట్టం కార్యాలయంలో కలిసి చిన్న, మధ్యతరహా దినపత్రికలు మ్యాగజైన్స్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు చెప్పారు



# కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు

## ■ ఎంపీ వద్దిరాజు ప్రకటన

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 21:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక 10ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు

మహానేత, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తీవ్ర బాధాకరమని ప్రజలు అంటున్నరు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకం ఇది ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు, మొత్తం 3బ్యారేజీలు,15 రిజర్వాయర్లు,9 సబ్ స్టేషన్లు,21పంప్ హౌస్ లు,203కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్,530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్,240టీఏంసీల నీళ్ల వినియోగం. మేడిగడ్డ మొత్తం 85పియర్స్ లో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్టు కాదు రాజకీయ దురుద్దేశంతో,కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగింది తెలంగాణలోని బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ



సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారు ఇది కాంగ్రెస్ "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమే తప్ప మరొకటి కాదు అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా,అబద్ధాలు ఆడినా, దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారు కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది,చేస్తున్నది ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక,వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ నోటీసులు ఇచ్చారు ఈవిధంగా ఎన్ని నోటీసులు ఇచ్చినా,కేసులు బనాయించినా, వేధింపులకు దిగినా,కుట్రలు చేసినా బీఆర్ ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుంది

# పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేందుకు రోబోటిక్ వర్క్‌షాప్ నిర్వహించిన అశోక వన్ మాల్

**హైదరాబాద్, 21 మే (నవభూమి):** అశోక వన్ మాల్, తాజా పరిజ్ఞానాన్ని నూతన తరం విద్యార్థులకు పరిచయం చేయాలనే లక్ష్యంతో, లీప్ రోబోట్స్ సంస్థతో కలిసి ఒక ప్రత్యేక రోబోటిక్ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ ద్వారా చిన్నారులకు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక అంశాలపై అమూల్యమైన అవగాహన కల్పించబడింది. పిల్లలు సెన్సార్లు, మోటర్లు, మైక్రోకంట్రోలర్లు వంటి ముఖ్యమైన భాగాలతో ఆచరణాత్మకంగా పని చేయడం ద్వారా రోబోటిక్స్ లో తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ఈ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్ 3%ణ% ఆబ్జెక్ట్ మేకింగ్, 3%ణ% పెన్ డ్రాయింగ్, రోబో బిల్డింగ్, రోబోటిక్ గేమ్‌లు వంటి వినూత్న కార్యకలాపాలను కలిగి ఉండడం విశేషం. పిల్లలు లెగో మైండ్‌స్టార్మ్స్, ఆర్డునో వంటి ఆధునిక రోబోటిక్ కిట్‌లను వినియోగించి స్వయంగా తమ రోబోలను నిర్మించారు, ప్రోగ్రామ్ చేశారు. నిపుణులైన బోధకుల మద్దతుతో వారు దృశ్య ప్రోగ్రామింగ్ భాషల ద్వారా కోడింగ్ ప్రాథమికాలకు పరిచయం పొందారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న చిన్నారులు ఆవిష్కరణాత్మక ఆలోచన, జట్టుకృషి, సమస్యలపై




విమర్శనాత్మక దృక్కోణం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. వారి కోసం సాంకేతికతను సరదాగా మరియు ఆచరణాత్మకంగా అనుభవించే ఒక విశిష్టమైన వేదికను ఈ కార్యక్రమం అందించింది. ఈ సందర్భంగా అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, "అశోక వన్ మాల్‌లో సందర్శకులకు విద్యా, వినోదం కలగలిపిన అనుభవాలను అందించాల న్నదే మా లక్ష్యం. రోబోటిక్స్ వర్క్‌షాప్ ద్వారా పిల్లలకు ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచడమే కాక, మాల్‌ను సందర్శించే అనుభవాన్ని మరింత ఆసక్తికరంగా మలచగలిగాం. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో నూతన ఆలోచనలకు వేదికగా మారుతాయి," అని అన్నారు.

# ఎస్సీ ఎస్టీ మైనార్టీ స్కూల్స్ గురుకుల పాఠశాలల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల సమీక్ష సమావేశం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 21 :** గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల అకౌంట్ లలో జమ చేసే విధి విధానాలపై సమీక్ష చేశారు. దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక ను సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ జూన్ మాసంలో పాఠశాలలు పున:ప్రారంభమవగానే విద్యార్థుల ఆధార్, ఫోటోలను సంబంధిత బ్యాంక్ బ్రాంచీలకు అనుసంధానించి వారి బ్యాంక్ అకౌంట్ లకు డెబిట్ కార్డు మంజూరు చేయించాలని అన్నారు. జూన్ మాసాంతం నాటికి రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థుల అకౌంట్ లలో కాస్మోటిక్ చార్జీల చెల్లింపులు జరిగే విధంగా తగు కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. దాదాపు 6లక్షల విద్యార్థులకు ఈ సదుపాయం అందించబడుతుందని అధికారులు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు డిబిటి ద్వారా చెల్లింపులు జరిగే విధంగా కార్యక్రమం



రూపొందించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించి విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాల ద్వారా కోనుగోలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రాజీవ్ యువ వికాసం, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ చెల్లింపులు తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎ. వర్షిణి, బిసి వెల్ఫేర్ కార్యదర్శి ఇ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ సర్కిల్ రాజీవ్ గాంధీ వర్ధంతి

## నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 21:** ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ సర్కిల్ అల్వాల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఐటీ రంగం ను ప్రవేశపెట్టిఅభివృద్ధి కి పాటుపడి పేద బడుగు వర్గాల శ్రేయస్సు కొరకు ప్రవేశపెట్టిన సంస్కరణల కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి సీనియర్ నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి సిఎల్ యాదగిరి సూర్య కిరణ్ బొబ్బిలి సురేందర్ రెడ్డి కొండల్ రెడ్డి ఉదయ్ కుమార్ సంజీవ్ కుమార్ కృష్ణ గౌడ్ భాస్కర్ శేఖర్ నాగేశ్వరరావు బలవంత రెడ్డి రాజేందర్ దిడ్ల స్వామి వి వి రావు శకుంతల నాయుడు వీనస్ మేరీ బాబిత నిర్మల రమాదేవి లక్ష్మి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ - మే 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాని స్వర్గీయ కి. శే రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుల మల వేసి ఘణ నివాళుల్పించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారులి . అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, %చీవీజ% అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, %చీవీజ% మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా మరియు డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి

# వేడుకలను విజయవంతం చేయండి



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , మే 21:** ఆది హిందూ సోషల్ లీగ్ వ్యవస్థాపకులు సంఘసంస్కర్త మాద రి భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆది హిందూ సోషల్ లీ గ్ ప్రధాన కార్యదర్శి మాధవి భాగ్యరెడ్డి వర్మ మనుమడు మాదరి అజయ్ గౌతమ్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రవీందర్ భారతిలో శు క్రవారం సాయంత్రం ఐదు గంటలకు జరిగే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆది హిందూ సోషల్ లీగ్ సంయుక్తంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని వివరించారు . కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ శ్రీమతి జీవీ వెన్నెల , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్ , రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు అలేఖ్య పుంజాల , శాసనసభ్యులు జి వివేక్ వెంకటస్వామి , అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ గంటా చక్రపాణి , నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ పి విజయ రెడ్డి , లతోపాటు ఆది హిందూ సోషల్ సర్వీస్ సభ్యులు డాక్టర్ రాహుల్ అమూల్ శాస్త్రి , పి బాల నరసింహా , బి ఎన్ జ్ఞాన ప్రకాష్ , జి రేణుక , డి బాల నరసింహ, బి సత్యనారాయణ, లతా గౌతం , డాక్టర్ బి జి ఆర్ గన్ శ్యామ్ లు పాల్గొంటారని వివరించారు. భాగ్యరెడ్డి వర్మ మెమోరీఎల్ స్మారక అవార్డు భాగ్యరెడ్డి వర్మ మెమోరియల్ స్మార్ట్ అవార్డు 2025 ను ప్రముఖ రచయిత చరిత్రకారులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు అందజేయనున్నట్లు ఆది హిందూ సోషల్ లిగ్ కార్యదర్శి అజయ్ గౌతమ్ తెలిపారు రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# 7వ రోజుకు చేరుకున్న సరస్వతి పుష్కరాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 21 :** చారిత్రాత్మక నేపథ్యాన్ని, ప్రకృతి ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సరస్వతి పుష్కరాల్లో సరస్వతి హారతి ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ సరస్వతి హారతిని ప్రభుత్వం ప్రత్యక్ష ప్రసారం కూడా చేస్తోంది. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్ది దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు, శివుడు ఒకే పానవట్టంపై సాక్షాత్కరించడమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్త్యం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు, పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి. మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్ లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పౌఢ) సరస్వతిగా ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్ధానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే బౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్ధానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షిణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది.

**అక్కడ అలా ఇక్కడ ఇలా...**

త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేస్తూ సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.

**ఏడో రోజున**

పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రాదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆధ్మాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత. గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిధ్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది





ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహం కూడా దిగువ ప్రాంతానికి సాగుతున్నందున కాళేశ్వరంలో పుణ్య స్నానాలు చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**ఉప్పల్ / నవభూమి:** రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో సీనియర్‌కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్.సి.సెల్, బిసి సెల్ నాయకులు, యూత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న, మాజీ ఎమ్మెల్యే కూన శైలంగౌడ్

**కుత్బుల్లాపూర్ - మే 18:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ ఆస్బెస్టాస్ హిల్స్ కాలనీలోని హనుమాన్ గుడిలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన కుమారుని హనుమాన్ మాలాధారణ సందర్భంగా హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు..అనంతరం హనుమాన్ మాలధారణ స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు..

# డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో సెల్ టవర్ ఎక్కిన కాంట్రాక్టర్

## 8 లక్షలు రావలసినట్టు ఆరోపణ

**కూకట్‌పల్లి, మే 21, (నవభూమి ప్రతినిధి) :** తాను పని చేసిన కంపెనీ 8 లక్షల రూపాయలు బకాయిలు చెల్లించలేదన్న కారణంతో ఓ సివిల్ కాంట్రాక్టర్ సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..హయత్‌నగర్‌కు చెందిన బత్తుల రాములు అనే కాంట్రాక్టర్, వసంత్‌నగర్‌లోని ఆర్ అండ్ ఎల్ ఇంజనీరింగ్ కంపెనీలో ఇటీవల కొన్ని పనులు చేపట్టాడు. అయితే తన బిల్లులకు సంబంధించిన సుమారు 8 లక్షల రూపాయలు కంపెనీ యజమాని సత్యనారాయణ ఇప్పటికీ చెల్లించలేదని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో కేపీహెచ్బీ కాలనీ ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లోని పాపులర్ మార్ట్ పై ఉన్న సెల్ టవర్ ఎక్కిన రాములు, తనతో పెట్రోల్ బాటిల్ కూడా తీసుకెళ్లి డబ్బులు రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని రాములకు నచ్చజెప్పి కిందకు దింపారు. డబ్బులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. తర్వాత పోలీసులు అతన్ని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి విచారణ కొనసాగుతోంది





## ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 సందర్భంగా

# పెయింటింగ్ పోటీలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 21 :** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ (దిల్‌సుఖ్‌నగర్, బోడుప్పల్ శాఖలు) తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, సనాత్నగర్, హైదరాబాద్ (ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ సత్తయ్య ) లు ఉమ్మడిగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్తో 21 మే 2025న ఒక పెయింటింగ్ పోటీని ఆయోజించాయి. ఈ కార్యక్రమంలో III తరగతి నుండి IX తరగతి వరకు చదివే విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ కళాత్మకత మరియు సృజనాత్మకత ద్వారా పర్యావరణ సంరక్షణపై అవగాహనను ప్రదర్శించారు.

**ప్రత్యేక అంశాలు:**

**--థీమ్:** ప్లాస్టిక్ కాలుష్యం విపత్తరమైన ప్రభావాలు, ప్రకృతిని రక్షించుకోవాల్సిన అవసరం.

**--విద్యార్థుల ప్రతిస్పందన:** పిల్లలు తమ చిత్రాల ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పునర్వినియోగం పర్యావరణ స్నేహపరమైన ప్రత్యామ్నాయాలను సృజనాత్మకంగా చిత్రీకరించారు. చాలా మంది పిల్లలు ఈ కార్యక్రమంతో సంతోషం మరియు సంతృప్తిని అనుభవించారు.

**- ముఖ్య అతిథులు:** విద్యా రత్న లయన్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి (ఛైర్పర్సన్, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ జాతీయ పర్యావరణ సంరక్షణ సలహాదారు) వారి ప్రేరణాత్మక మాటలతో విద్యార్థులను ప్రోత్సహించారు. పర్యావరణ సుప్రజాత్వాన్ని నెలకొల్పడంలో యువత పాత్రను అవగాహన చేసుకునేలా మార్గదర్శనం అందించారు.

**- ఆయోజకులు:** వైస్ ప్రిన్సిపాల్ మాధవి కోఆర్డినేటర్ శ్రీ సలాం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, తెలుగులో ప్లాస్టిక్ కాలుష్యం ప్రభావాలు పరిష్కార మార్గాలను వివరంగా వివరించారు.

**ప్రతిపాదన:** ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పర్యావరణ సంరక్షణపై మరింత జాగ్రత్తగా బాధ్యతాయుతంగా మారాలనే సందేశం ప్రసారమైంది. మన అన్ని ప్రయత్నాలతో భూమిని ఆరోగ్యకరమైన పచ్చని గ్రహంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుందాం!

**కృతజ్ఞతలు:**

తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, పాలకాండ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాలకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

**సంప్రదింపులు:**

లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్సుఖ్నగర్.

ఇమెయిల్: **example@lotuslap.edu.in**

"పచ్చదనం ప్రాణదానం!"మని

లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ టీమ్ నినాదాలు చేసంది













## సిసి రోడ్డు పనులను పరిశీలించిన

# మాజీ చైర్మన్ పావనీ జంగయ్య యాదవ్

**మేడ్చల్- మే 21:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ 1వ వార్డు లో 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న బిసి. రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ గ మాట్లాడుతూ గత పాలక వర్గం సహకారం తో ఘట్కేసర్ మునిసిపల్ 1వ వార్డు లో 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది అని, రానున్న రోజుల్లో ప్రతి వార్డు లోని వాడ లను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కి రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలని సూచించారు... పలు వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి గారు, %ంఎ% సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గారు, 1వ వార్డు అధ్యక్షుడు చంద్ర శేఖర్ గారు, సురేష్ రావు, వారికుప్పల లింగ స్వామి గారు, పురుషోత్తం నాయక్ గారు, కడుపొల్ల రాజు గారు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వేడుకలు



**ఘట్కేసర్ - మే 21:(నవభూమి ప్రతినిధి)** మున్సిపల్ లోని డా. అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఘన నివాళి అర్పించినఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు సిహెచ్ మచ్చెందర్ రెడ్డి, కీసర గుట్ట దేవాలయ డైరెక్టర్లు సగ్గు అనిత,సామల అమరేందర్, మత్స్య శాఖ డైరెక్టర్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్లు కడపొల్ల మల్లేష్, కుతాడి రవీందర్ మాజీ ఎంపీటీసీ కందుల కుమార్ ముదిరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి,మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి రెహ్మాన్,బి బ్లాక్ %ంఎ% సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొక్క సంజీవ రెడ్డి, అంకుషపుర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగి శంకర్, సీనియర్ నాయకులు కె నర్సింగ్ రావ్, గాయరు విశ్వనాథ్, కీసర గుట్ట దేవాలయ మాజీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్, సెల్ నాయకులు చంద్ర మోహన్, చందు,సల్మాన్ రాజ్, తదితరులు పాల్గొన్నార

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్- మే 21:(నవభూమి ప్రతినిధి)** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను మేడ్చల్ లో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద ఆయన ఫోటోకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో రాజీవ్ గాంధీ ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఆయన అడుగుజాడలో నడవవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ గువ్వా రవి ముదిరాజ్ , మాజీ చైర్మన్ దీపికా నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చీల రమేష్ ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, యూత్ ప్రెసిడెంట్ రాకేష్, రాహుల్ యాదవ్, వరద రెడ్డి,సుదర్శన్ రెడ్డి, బిపిటి రాజు, శేఖర్ గౌడ్, శ్రీకాంత్ , టైలర్ రాజు ,వెంకటేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ కన్నకలలను నిజం చేయాలి

**కుత్బుల్లాపూర్ - మే 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం దివంగత మాజీ ప్రధాని ఆధునిక భారత నిర్మాత, యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు స్మరించుకున్నారు

### నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (NEP 2020) అమలుకు అంకితంగా

# గ్రేడ్ 1కి కచ్చితంగా 6 ఏళ్లు నిండి ఉండాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 21 :**

**విషయం:** చిన్నారుల ప్రగతి కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం ౹ 6 సంవత్సరాల వయస్సు నిండి మాత్రమే గ్రేడ్ 1 (పెహ్లే క్లాస్)లో ప్రవేశం కల్పించాలి

ప్రియమైన యువ తల్లిదండ్రులకు, విద్యాభిమానులకు, ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అధికారులకు,

కోవిడ్-19 మహమ్మారి అనంతరం విద్యార్థులలో పెద్ద ఎత్తున నేర్చుకునే లోటులు ఏర్పడ్డాయని ACER నివేదికలు (2024, 2025) స్పష్టంగా సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో National Education Policy (NEP) 2020ను అనుసరించి, గ్రేడ్ 1లో ప్రవేశించేటప్పుడు విద్యార్థి కనీసం 6 సంవత్సరాల వయస్సు కలిగి ఉండటం తప్పనిసరిగా చేయాలన్న విజ్ఞప్తి చేస్తున్నాము. ఇది నిబంధన మాత్రమే కాదు ౹ ఇది శాస్త్రీయంగా ఆధారితమైన, పిల్లల మానసిక మరియు విద్యా అభివృద్ధికి మేలు చేసే కీలకమైన మార్గదర్శకత.

NEP 2020 ప్రకారం గ్రేడ్ 1లో ప్రవేశానికి వయస్సు ప్రమాణం

విద్యా విధాన పునర్నిర్మాణం 5ం3ం3ం4 మోడల్

Foundational Stage:

3 సంవత్సరాల ప్రీ-స్కూల్ విద్య (నర్సరీ, LKG, UKG లేదా అంగన్‌వాడి)

తదుపరి 2 సంవత్సరాలు: గ్రేడ్ 1, గ్రేడ్ 2

ఈ దశ పూర్తయిన తరువాతే పిల్లలు 6 సంవత్సరాల వయస్సుతో గ్రేడ్ 1లో చేరాలి.

6 సంవత్సరాల వయస్సు ఎందుకు అవసరం?

ఆలోచనా మానసిక వికాసం:

6 సంవత్సరాల వయస్సులో పిల్లలు పాఠశాల విద్యకు మానసికంగా, భావోద్వేగంగా సిద్ధంగా ఉంటారు. చదవడం, రాయడం, గణితం వంటి విషయాలను అర్థం చేసుకోవటానికి వీరు సిద్ధంగా ఉంటారు

**సజావుగా నేర్చుకునే ప్రక్రియ:**

ప్రీ-ప్రైమరీ దశలో పిల్లలు ఆటల ద్వారా, కథల ద్వారా, క్రీడల ద్వారా నేర్చుకుంటారు.

ఇది ఒత్తిడిలేని బలమైన భవిష్యత్ పునాది వేస్తుంది.

6ం సంవత్సరాల వయస్సు కలిగిన ప్రవేశానికి లాభాలు

**విద్యార్థులకు:**

భయం లేకుండా నేర్చుకునే ధైర్యం పెరుగుతుంది.

మానసిక ఒత్తిడి తగ్గుతుంది. సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన పెరుగుతుంది.

**తల్లిదండ్రులకు:**

పిల్లల అభివృద్ధిని సరైన కోణంలో అర్థం చేసుకునే అవకాశం.

త్వరగా చదువు మోపకుండా పిల్లలకు సమయానుగుణంగా అభివృద్ధి చేకూరేలా చేస్తుంది.

**ఉపాధ్యాయులకు:**

పూర్తి సిద్ధతతో ఉన్న పిల్లలను బోధించవచ్చు.

తరగతి అంతటా చురుకైన సహకారం ఉంటుంది.

**సమాజానికి:**

విద్యతో పాటు మానసికంగా సమతుల్యంగా ఎదిగిన పౌరులు తయారు అవుతారు.

డ్రాప్ అవుట్స్ తగ్గుతాయి.

సమగ్ర విద్యా వ్యవస్థకు తోడ్పాటవుతుంది.

6 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ ఉన్న పిల్లలను గ్రేడ్ 1లో చేర్చితే ఎదురయ్యే సమస్యలు

విద్యా మరియు అభివృద్ధిలో అసమతుల్యత

భావోద్వేగ ఒత్తిడి, నడవడికలో మార్పులు

పునాది బలహీనత వల్ల భవిష్యత్‌లో బలహీన విద్యా ప్రగతి

ప్రజలతో విజ్ఞప్తి అధికారులకు విజ్ఞాన పిలుపు

**తల్లిదండ్రులకు:** దయచేసి మీ పిల్లవాడి వయస్సు 6 సంవత్సరాలు నిండి తర్వాతే గ్రేడ్ 1లో చేర్పించండి. వారి బాల్యం సేదతీరే దశ, పోటీకి నెట్టే దశ కాదు.

**ప్రత్యేక పాఠశాలలకు:** 2020 మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయండి. మానవీయమైన విద్యా పద్ధతుల వైపు అడుగులేయండి. విద్యా శాఖలకు: తెలంగాణ ప్రభుత్వం భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఈ వయస్సు ప్రమాణాన్ని దేశవ్యాప్తంగా అనివార్యంగా అమలు చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రఖ్యాత విద్యావేత్త పర్యావరణవేత్త నుండి సందేశం

'పిల్లలు నడవటం నేర్చుకునే ముందు, వారిని పరుగు పందెంలో నెట్టకండి. విద్య అనేది బాల్యంలోని జ్ఞాన రాగంతో సాగాలి పోటీ క్యాలెండర్‌తో కాదు. పిల్లలను వారి అభివృద్ధి దశకు అనుగుణంగా అభివృద్ధి చెందేలా విద్యా మార్గదర్శకాలను అమలు చేయండి.ప్రతి విద్యార్థి తనకు తగిన సమయానికి వికసించేందుకు అవకాశం ఇవ్వండి ఆనందంతో, ఆత్మవిశ్వాసంతో"

డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గౌరవనీయ విద్యావేత్త మరియు పర్యావరణవేత్త జాతీయ సలహాదారు తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ చైర్మన్, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ మన బిడ్డల బాల్యాన్ని గౌరవించదగిన విద్యా వ్యవస్థను కలసి నిర్మిద్దాం.ప్రేమతో నేర్చుకునే తరాన్ని తయారుచేద్దాం భయంతో కాదు

### అన్ని రాజకీయ పార్టీలు యుద్ధం చెయ్యమంటే,

# చెయ్యలేని ప్రధాని మోడీ

■ **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి ఎస్ బోస్**

**కుత్బుల్లాపూర్ - మే 21:(నవభూమి ప్రతినిధి** (సిపిఐ కుత్బుల్లాపూర్ మండల 4 వ మహాసభ నేడు షాపూర్ నగర్ లోని ఏఐటీయూసీ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్‌లో మండల్ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభను బోస్ ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తూ ఈ దేశం స్వతంత్రం కోసం పోరాటం చేసింది భారత కమ్యూనిస్టు పార్టీనేనని, దేశాభక్తులని చెప్పుకునే ఆర్ ఎస్ ఎస్ ఏనాడూ స్వతంత్ర పోరాటంలో పాల్గొనలేదని ఇవ్వాల సిపిఐ పార్టీ గురించి కమ్యూనిజం గురించి మాట్లాడటం తగదని ఈ దేశంలో కమ్యూనిజం రావడం తధ్యమని అన్నారు. బిజెపి వచ్చాక అన్ని పోర్టులను ఆదానికి ఇవ్వడం వల్లే నేడు డ్రగ్స్ విచ్చలవిడిగా దేశంలోకి వస్తున్నాయని,బీజేపీ హిందూ అనే పేరుతో రాజకీయం చేస్తూ ఆ హిందువులనే టాక్స్ ల పేరుతో దోపిడీ చేస్తూ వ్యాపారస్తులకి లాభం చేకూరుస్తున్నాడని,పుల్వమా లాగా పెహల్గం ఉగ్రవదుల దాడిని వాడు కుందాం అనుకుంటే తనకి వ్యతిరేకం అయ్యిందని, బీజేపీ నాయకులు సైనికుల త్యాగాన్ని వక్రీకరిస్తూ అవమానంగా మాట్లాడుతుంటే మోడీ కండించకపోవడం ఆ నాయకులను ప్రోత్సాహించడమేనని, ఈ మధ్యలో దొరికిన గుడాచారులు బీజేపీ,ఆర్ఎస్ఎస్‌కు సంబందించిన వారే ఉన్నారని, వారిని ద్రోహులని బీజేపీ,ఆర్ఎస్ఎస్ వారు ప్రచారం చెయ్యకపోవడం చూస్తుంటే వాళ్ళ సంస్థలో పనిచేసేవారు దేశాప్రోహులని చెప్పకపోవడం, వాళ్లే దేశాద్రోహులను పెంచుతున్నట్లు అనుకోవాలా అని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలను తగ్గించమని, నిరుద్యాగం గురించి, అవినీతి గురించి మాట్లాడకుండా మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఒకే దేశం ఒకే టాక్స్ అని ప్రచారం చేసిన మోడీ పెట్రోల్ పై కూడా టాక్స్ ను అమలు చెయ్యకపోవడం మోడీ కేవలం నినాదాల వరకే పరిమితం తప్పించి ప్రజలకు సేవ చేయడని,వ్యాపారస్తులకే సేవ చేస్తాడని విమర్శించారు. మోడీ,బీజేపీ కి 37%ప్రజలు మాత్రమే ఓట్లు వేశారని 63%ప్రజలు వ్యతిరేకంగా వేశారని మెజారిటీ ప్రజలు వ్యతిరేకంగా ఓటు వేస్తే ప్రధాని అయ్యారని కావున ఎన్నికల విధానంలో కూడా మార్పు రావాలని దానికోసం మనం పనిచెయ్యాలని కోరారు. అందరు పోరాటం చేస్తే తెలంగాణ వచ్చిందని కెసిఆర్ వల్ల కాదని,తెలంగాణ వచ్చాక అవినీతి మితిమిరి పోయిందని, కబ్జాలు పెరిగిపోయాయని, కార్మికులపై దాడులు పెరిగాయాన్ని, ఉచితలపై మాట్లాడుతున్నారని,కానీ దోపిడీ చేస్తున్న వారిగురించి మాట్లాడట్లేదని, పని కల్పించకుండా మాట్లాడటం తగదని అన్నారు. ఆధాని అంబానీ లకు 6 లక్షల కోట్లు మాపి చెయ్యడం గురించి మాట్లాడాలని, వ్యాపారస్తుల దోపిడీపై ప్రచారం చెయ్యాలని అన్నారు. అధికారంలో ఉన్న పార్టీల నాయకులు అధికారులను వాడుకొని పనులు చేయిస్తుంటే మరో పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ అధికారులు జైలుకు పోతున్నారని, కావున అధికారులు నిష్పాక్షపాతంగా వ్యవహరించి సమాజాన్ని కాపాడాలని కోరారు. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తికి మహారాష్ట్రలో అవుమానం జరిగిందని,బీజేపీ హయాంలో అధికారులకు గౌరవమర్యాదలు లేవని అన్నారు సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్ గారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు మన ప్రాంతంలోనే జరుగుతున్నాయి కాబట్టి సిపిఐ కార్యకర్తలు కదిలి జయప్రదం చెయ్యాల్సిందిగా కోరారు,సిపిఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మండలంలో లక్షల ఎకరాలు వేలాది మంది ప్రజలకు అనేక బస్తిలను ఏర్పాటు చేసిన చరిత్ర ఉందని,అనేక కార్మిక సంఘాల్లో వేలాది మందికి సభ్యత్వం ఉన్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మిక హక్కులను కాపాడటానికి పోరాటం నిర్వహిస్తున్నామని అన్నారు. యువకులు మహిళలు హిందూ అనే పేరుతో రాజకీయాలను దృష్టిలను పెట్టుకొని మోసపోవద్దని ప్రజల కోసం నిత్యం పనిచేసేది కమ్యూనిస్టులేనని కావున కమ్యూనిస్టులను అందరించాలని కోరారు.

ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, మండల కార్యవర్గ సభ్యులు హైమావతి,ప్రవీణ్, శ్రీనివాస్, నర్సయ్య, నర్సింహారెడ్డి, దుర్గయ్య, సాధనంద్, భాస్కర్, కృష్ణ, వెంకటేష్ ,రాములు, సహదేవరెడ్డి ,భాస్కర్, బాబు, సత్యవతి, సాయిలు, రవి, సామెల్, శ్రీనివాస్ చారి, వీరాస్వామి, సుంకరెడ్డి, ఇమామ్, భీమేష్, యూసఫ్, కీర్తి, జంబూ, తదితరులు పాల్గొన్నారు